క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
16-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 237

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



తెలంగాణ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, గులాబీ పార్టీ నాయకత్వం మధ్య పోరు గట్టిగానే సాగుతోంది. విమర్శలు, ప్రతి విమర్శలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. సిద్దిపేటలో కవిత మాజీ మంత్రి హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు..

కవిత దూకుడు!

గులాబీ పార్టీ అగ్రనేతలపైనే నేరుగా విమర్శలు

సరైన రీతిలో తిప్పికొట్టలేకపోతున్న బిఆర్ఎస్

రేవంత్ ఏజెంట్ అంటూ ఆరోపణలు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : భూకంప జోన్ లో మల్లన్న సాగర్ ప్రాజెక్టును నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని.. కొండపోచమ్మ సాగర్ నుంచి కెసిఆర్ ఫామ్ హౌస్ కు కాలువ నిర్మించారని.. నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగుల నిధులు మళ్లింపు పేరుట 200 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని కవిత సంచలన ఆరోపణలు చేశారు. తన వద్ద ఉన్న విజిలెన్స్ నివేదికలు, రికార్డులను ప్రస్తావిస్తూ ఆమె గులాబీ పార్టీ అగ్రఎ నేతలైన హరీష్ రావు, కేటీఆర్ ల పై విమర్శలు గుప్పించారు.

- మిగతా 3వ పేజీలో



భారత్ వ్యతిరేక సమ్మిట్!

పెట్టుబడుల కోసమా? రాజకీయాల కోసమా?

హైదరాబాద్ సన్నాహక సభలో అంతా రాజకీయ ప్రసంగాలే..

కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలకు దారితీస్తున్న వైనం

మిగతా 2,లో

మోదీతో రేవంత్!



ఢిల్లీలో ప్రత్యేక భేటీ

జాతీయ క్రీడా పోటీలకు ప్రత్యేక ఆహ్వానం

ఆహ్లాద పూరిత వాతావరణంలో సమావేశం

తెలంగాణకు రూ.30 వేల కోట్ల ప్యాకేజీ కావాలి..

క్రైమ్ మిర్రర్, న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులు, ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులు, లోటు వర్షపాతం వంటి అంశాలపై ప్రధానితో చర్చించేందుకు సీఎం ఈ భేటీలో పాల్గొని వినతి పత్రం సమర్పించారు. డిసెంబర్ లో తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వేదుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీని సీఎం రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి రాష్ట్రంలో తలపెట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, గ్లోబల్ ఇన్వెస్టెంట్స్ లక్ష్యాలను వివరిస్తూ ప్రత్యేక పత్రాలను అందజేశారు.

ఖేలో ఇండియా క్రీడా పోటీలు..

జాతీయస్థాయిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా తెలంగాణలో జరగబోయే ఖేలో ఇండియా క్రీడా వేడుకల ఏర్పాట్లు, రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర ఆర్థిక సహాయం పై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్ వెంట రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే భారత్ సమ్మిట్ నిర్వహించిన మరుసటి రోజే సీఎం రేవంత్ ప్రధాని నరేంద్ర మోడీని ప్రత్యేకంగా కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించడం పై విమర్శలు వచ్చాయి.



తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇంచార్జ్!

కర్ణాటక కు చెందిన బిఎం సందీప్ కుమార్ నియామకం

మీనాక్షి నటరాజన్ విదేశాలకు వెళ్లడంతో పోస్ట్ ఖాళీ

ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసిసి

2లో



అమరావతిలో మెగా రైల్వే స్టేషన్!

24 ప్లాట్ ఫారాలతో అత్యాధునికంగా..

రోజుకు మూడు లక్షల మంది ప్రయాణికుల రాకపోకల సామర్థ్యంతో

రాజధానికి కేంద్ర రైల్వే శాఖ వరం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీ రాజధాని అమరావతి విషయంలో కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే కనెక్టివిటీ ప్రాజెక్టుకు కదలిక వచ్చింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో రాజధానిని

మిగతా 2,లో


సిక్కోలు జడ్పీ సెగలు!

చైర్ పర్సన్ పదవి కోసం పోటాపోటీ

కూటమిలోని మూడు పార్టీల లో ఆశావహులు

కింజరాపు కుటుంబ ఆశీస్సుల కోసం పడిగాపులు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీ రాజకీయాల్లో శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక స్థానం. ఈ జిల్లా నుంచి ఎంతోమంది నాయకులు ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర నాయకులుగా గుర్తింపు పొందారు. అందుకే ఇక్కడ రాజకీయాలు హాట్ హాట్ గా ఉంటాయి.



మిగతా 3,లో



బాచుపల్లి 'వాసవి' మోసం!

ప్లాట్ల స్వాధీన ప్రక్రియలో తీవ్ర జాప్యం

రెండేళ్ల కిందట కాలపరిమితి పూర్తి

అమలు కానీ రేరా ఆదేశాలు

ఆందోళనలో కొనుగోలుదారులు

మిగతా 2,లో

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..


కేంద్ర బృందానికి వివరించిన చంద్రబాబు

కేంద్ర బృందంతో వర్చువల్‌గా సమావేశమైన సీఎం చంద్రబాబు

రాష్ట్రానికి తక్షణ తుపాను సాయం అందించాలని విజ్ఞప్తి

నాలుగు జిల్లాల్లోని 60 ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం

క్షేత్రస్థాయిలో నష్టం తీవ్రంగా ఉందని తెలిపిన కేంద్ర అధికారులు



మురసు తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందంతో ఆదివారం ఆయన వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించింది. వరుస తుపాన్లు, ఎల్ నినో

మిగతా 3,లో

కేసీఆర్, కేటీఆర్‌లకు బిగుస్తున్న ఉచ్చు!

ఫోన్ ట్యాపింగ్ కేసులో ? ఫైనల్ ఛార్జ్‌షీట్..

ఫోన్ ట్యాపింగ్ కేసులో తుది ఛార్జ్‌షీట్ సిద్ధం చేస్తున్న సిట్

కేసీఆర్‌ను ఏ1, కేటీఆర్‌ను ఏ2గా పేర్కొనేందుకు సన్నాహాలు

ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలతో పటిష్ఠంగా ఛార్జ్‌షీట్ రూపకల్పన

ఎలక్టోరల్ బాండ్ల కోసం బెదిరింపుల ఆరోపణలపై కీలక వాంగ్మూలం

ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రైవేటు వ్యక్తుల పాత్రపైనా ప్రస్తావన



బాచుపల్లి 'వాసవి' మోసం!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: హైదరాబాద్ బాచుపల్లి లోని ప్రతిష్టాత్మక గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు.. వాసవి అర్బన్ లో సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఆశపడ్డ వందలాదిమంది మధ్యతరగతి కుటుంబాలు.. ఇప్పుడు తీవ్ర ఆర్థిక, మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. 2021లో ఈ ప్రాజెక్టులో ప్లాట్లు బుక్ చేసుకున్న కొనుగోలుదారులకు, ఆరు నెలల గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని డిసెంబర్ 2024 నాటికి ప్లాట్లను అప్పగిస్తామని నిర్మాణ సంస్థ ఒప్పందం చేసుకుంది. అయితే గడువు ముగిసి సుదీర్ఘకాలం గడుస్తున్నా వాసవి ఇన్ఫ్రా కాన్ ఎల్ ఎల్ పి పట్టించుకోలేదు. నిర్మాణ పనులు ఆశించిన పురోగతి లేదు. హ్యాండోవర్ ప్రక్రియ వాయిదా పడుతూ వస్తుండడంతో కొనుగోలు దా రుల్లో ఒక రకమైన ఆందోళన వ్యక్తం అవుతుంది.

బ్యాంకుల నుంచి ఒత్తిడి..

దాదాపు రెండు సంవత్సరాల పాటు జాప్యం జరిగింది. ఒకవైపు సొంత ఇల్లు చేతికి చేరకపోగా.. మరోవైపు బ్యాంకుల నుంచి తీసుకున్న గృహ రుణాలకు నెలవారి వాయిదాలు ప్రారంభం కావడంతో కొనుగోలుదారులపై మోయలేని ఆర్థిక భారం పడుతుంది. ప్రస్తుతం నివసిస్తున్న అద్దె ఇళ్లకు అద్దెలు చెల్లిస్తూనే.. ఇంకా పూర్తికాని ప్లాట్లకు లక్షలాది రూపాయల ఈఎంఐలు కట్టలేక మధ్యతరగతి ఉద్యోగులు నరకయాతన అనుభవిస్తున్నారు.. గతంలో నిర్మాణ సంస్థకు నెలకు 7000 రూపాయల చొప్పున గుడ్ విల్ సపోర్ట్ ఇస్తామని... దశలవారీగా బ్లాకులను అప్పగిస్తామని ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని బాధితులు వాపోతున్నారు.

రేరా ఆదేశాలు..

అయితే తమకు జరిగిన మోసంపై బాధితులు తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని ఆశ్రయించారు. రేరా వారికి అనుకూలంగా కీలక ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలు దారులు చెల్లించిన మొత్తం పై.. 2025 జూన్ 26 నుంచి చట్టబద్ధంగా ప్లాట్ అప్పగించే వరకు వార్షికంగా 10.70% వడ్డీతో నష్టపరిహారం చెల్లించాలని.. ఒప్పందంలో లేని 30 వేల రూపాయల డిబ్రిస్ చార్జీలను వసూలు చేయకూడదని ఈ ఏడాది ఆగస్టులో రేరా స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా ఆదేశాల ను పాటించకపోతే సెక్షన్ 63 కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

రోడ్డు ఎక్కుతున్న బాధితులు..

తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి నెలలు గడుస్తోంది. కానీ బిల్డర్ నుంచి తమకు ఎంతవరకు ఎలాంటి పరిహారం అందలేదని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం బకాయిలను క్లియర్ చేసి ప్రతి నెల వడ్డీ చెల్లించాల్సి ఉన్నా.. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. రేరా తీర్పులు కేవలం కాగితాలకి పరిమితం కాకుండా.. ప్రభుత్వంతో పాటు అధికారులు బాధ్యత వహించి తమకు పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు. వీలైనంత త్వరగా ఆ ప్లాట్లు స్వాధీన ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఇప్పుడు బాధితుల నిత్య ఆందోళనతో బాచుపల్లి ప్రాంతం దద్దరిల్లుతోంది. ప్రభుత్వం జోక్యం కల్పించుకోవాల్సిన అవసరం ఉంది.


మోదీతో రేవంత్!

ప్రత్యేక ఆకర్షణ..



ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తున్నారు. వారిద్దరూ పరస్పరం గౌరవించుకుంటున్నారు. అయితే తాజాగా భేటీ సైతం స్నేహపూర్వక వాతావరణం లో కొనసాగడం విశేషం. ప్రధాని నరేంద్ర మోడీ మెడలో సాంప్రదాయ పట్టు కండువాను అలంకరించి.. నవ్వుతూ ఆహ్వాన పత్రాన్ని అందిస్తున్న సమయంలో ఇద్దరు నేతలు ఎంతో ఆప్యాయంగా ముచ్చటించుకున్నారు. జాతీయ క్రీడా వేడుకల పత్రాలను ప్రధానికి చూపుతున్న సందర్భంలో ఇరువురి ముఖాల్లోనూ కనిపించిన చిరునవ్వులు, సానుకూల దృక్పథం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

భారత్ వ్యతిరేక సమ్మిట్!



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో డిసెంబర్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నారు. పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని ప్రపంచానికి చాటి చెప్పేందుకు తాజాగా రెండు రోజులపాటు హైదరాబాదులో భారత్ సమ్మిట్ 2026 నిర్వహించారు. అయితే ఈ సదస్సు జరిగిన తీరును గమనిస్తే.. ఇందులో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే వాణిజ్యపరమైన చర్చల కంటే.. పూర్తిగా రాజకీయ అంశాలకి పెద్దపీట వేశారు. పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ ఇన్వెస్టర్లకు బదులుగా వివిధ దేశాలకు చెందిన వామపక్ష, సోషలిస్టు రాజకీయ ప్రతినిధులు, మేధావులను ఆహ్వానించడం ద్వారా ఇది ప్రభుత్వ పెట్టుబడుల సదస్సుల కాకుండా.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత సభలా మారిపోయిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

దేశ అంతర్గత వ్యవహారాలపై..

ఈ సదస్సు వేదికగా విదేశీ ప్రతినిధులు భారతదేశ అంతర్గత వ్యవహారాలు, రాజ్యాంగ సంస్థలపై చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీసాయి. ది పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ నేత గీయాకోమా ఫిలిప్ బెక్ సహా పలువురు విదేశీ ప్రతినిధులు భారత ఎన్నికల ఫలితాలు, న్యాయవ్యవస్థ పనితీరుపై విమర్శలు గుప్పించడంపై సాధారణ ప్రజల్లోనూ విస్మయం వ్యక్తం అవుతోంది. దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించాల్సింది పోయి.. విదేశీలను హైదరాబాద్కు పిలిపించి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడించడం వల్ల.. అంతర్జాతీయ ఇన్వెస్టర్లలో దేశ ప్రతిష్ట దెబ్బతింటుందన్న ఆందోళన వ్యక్తం అవుతుంది.. తెలంగాణ పన్ను చెల్లింపు దారుల నుంచి సుమారు రూ.100 కోట్లు ఖర్చు చేసి లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిఆర్ ప్రచారం కోసం ఈ సదస్సును వాడుకున్నారు అన్న విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.

కనిపించని పెట్టుబడుల ఛాయ..

ఈ సదస్సులో జరిగిన చర్చాంశాలను పరిశీలిస్తే భౌగోళిక రాజకీయాలు, ప్రగతిశీల రాజకీయాలు, వాతావరణ న్యాయం, విదేశాంగ విధానం వంటి అంశాలపైనే ప్రధానంగా ప్రసంగాలు సాగాయి. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు ఉన్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై ఒక్క కీలక ఒప్పందం కానీ, పెట్టుబడిదారుల సదస్సు కానీ జరిగిన దాఖలాలు కనిపించలేదు. పైగా 315 మంది ఆహ్వానితుల్లో 115 మందికి కేంద్రం వీసాలు నిరాకరించిందంటూ కాంగ్రెస్ నేతలు శశి థరూర్, సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అందుకే ఈ సదస్సు ఉద్దేశం కాస్త పూర్తిగా మోడీ వర్సెస్ రాహుల్ గాంధీ రాజకీయ యుద్ధంలో మారిపోయింది.

వివాదం ఖాయం..

కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఈ భారత సమ్మిట్ వివాదం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇలా వస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ మాట్లాడారు. 70 దేశాల నుంచి వచ్చిన వెయ్యి మంది ప్రతినిధులు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారి.. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతారని సమర్థించుకున్నారు. కారణాలు ఏమైనప్పటికీ రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, యువత ఉపాధికి దోహదపడాల్సిన ఒక అంతర్జాతీయ వేదిక.. విదేశీ ప్రతినిధుల రాజకీయ విమర్శలకు.. జాతీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువుగా మారడంపై విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే సదస్సులు రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర వాస్తవ పెట్టుబడుల అవసరాలకే పరిమితమైతే బాగుండేది అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

అమరావతిలో మెగా రైల్వే స్టేషన్!

అనుసంధానించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ప్రస్తుత కోర్ క్యాపిటల్ ప్రాంతంలో రైల్వే లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ప్రతిపాదనలకే పరిమితం అయింది. అయితే ఇటీవల రైల్వే శాఖతో జరిగిన సంప్రదింపులకు అమరావతి రైలు మార్గంపై తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కొద్దిపాటి మార్పులతో రైల్వే మార్గాన్ని ఖరారు చేశారని చెబుతున్నారు. అందులో భాగంగా కోర్ క్యాపిటల్ ప్రాంతంలో అమరావతి రైల్వే స్టేషన్ నిర్మించాలని దాదాపు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

తాజా మార్పులతో..

గతంలో రాజధాని కోసం 56.53 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలని భావించారు. అయితే తాజాగా చేసిన మార్పులతో 58.1 కిలోమీటర్ల మేర రైల్వే మార్గం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. తాడికొండకు ఐదు కిలోమీటర్ల దూరంలో కోర్ క్యాపిటల్ ప్రాంతంలో నిర్మించనున్న రైల్వే స్టేషన్ పై కూడా కీలక అప్డేట్ వచ్చింది. విమానాశ్రయ టెర్మినల్ తరహాలో అత్యంత ఆధునిక సదుపాయాలతో భారీ రైల్వే స్టేషన్ నిర్మించనున్నారని చెబుతున్నారు. ఇందులో సుమారు 24 ప్లాట్ఫారాలు, నాలుగు టెర్మినల్ ఉంటాయని చెప్పుకొస్తున్నారు. రోజుకు మూడు లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో ఈ మెగా రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలనే ప్రతిపాదిస్తున్నారు. దీనికి తుది ఆమోదం లభిస్తే ప్రస్తుతం రాష్ట్రంలో అత్యధిక ప్లాట్ ఫారాలు ఉన్న విజయవాడ, విశాఖపట్నం స్టేషన్లను దాటి అమరావతి ఆంధ్ర ప్రదేశ్లో అతిపెద్ద రైల్వే స్టేషన్ గా నిలవనుంది.

ప్రధాన రైల్వే నెట్వర్క్ తో..

అమరావతి రాజధాని ప్రాంతాన్ని ప్రధాన రైల్వే నెట్వర్క్ తో అనుసంధానించేందుకు ఎర్రుపాలెం – అమరావతి– నంబూరు మధ్య 57 కిలోమీటర్ల సింగిల్ బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ను నిర్మిస్తున్నారు. 2024 అక్టోబర్ 24న కేంద్ర క్యాబినెట్ ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ప్రారంభంలో అంచనా వ్యయం రూ.2245 కోట్లుగా పేర్కొన్నారు. ఈ 57 కిలోమీటర్ల మార్గంలో అమరావతి సహా మొత్తం తొమ్మిది కొత్త రైల్వే స్టేషనులను నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ రైల్వే మార్గంలో కృష్ణా నదిపై నిర్మించబోయే భారీ వంతెన అత్యంత కీలకమైనది. గతంలో ఈ బ్రిడ్జి పొడవు 3.2 కిలోమీటర్లు గా ప్రచారంలో ఉన్నప్పటికీ.. రాజా నివేదిక ప్రకారం మాత్రం 3.38 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెనను నిర్మించనున్నారు. కేవలం ఈ వంతెనతో పాటు అప్రోచ్ పనుల కోసమే రూ.565.83 కోట్ల అంచనాలు రూపొందించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల మధ్య రైల్వే కనెక్టివిటీ మరింత బలోపేతం కానుంది.

ప్రధాన రైల్వే హబ్ గా..

సమీప భవిష్యత్తులో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అమరావతి ఒక ప్రధాన రైల్వే హబ్ గా అభివృద్ధి చెందే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ ప్రాజెక్టు టెండర్ల దశలో ఉంది. 57 కిలోమీటర్ల మార్గాన్ని నాలుగు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టేందుకు రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుంది. 2026 అక్టోబర్ నాటికి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుండగా.. చివరి ప్యాకేజీ బిడ్ల దాఖలకు నవంబర్ 23 తుది గడువుగా నిర్ణయించారు. బిడ్ల పరిశీలన, ఖరారు ప్రక్రియ ముగిసిన తర్వాత క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఈ ప్రాజెక్టుకు కదలిక వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర రైల్వే శాఖ నిధుల కేటాయింపు, సాంకేతిక అనుమతులు, రాష్ట్ర ప్రభుత్వం వేగంగా భూసేకరణ చేపట్టడం వంటి వాటిపై దృష్టి పెట్టింది. నిజంగా ఇది అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పరిణామం.



కేసీఆర్, కేటీఆర్లకు బిగుస్తున్న ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)


తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను ప్రధాన నిందితుడిగా (ఏ1), ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ను రెండో నిందితుడిగా (ఏ2) పేర్కొంటూ తుది ఛార్జ్షీట్ దాఖలు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. చట్టవిరుద్ధమని తెలిసినప్పటికీ ఫోన్ ట్యాపింగ్కు అనుమతులు ఇచ్చారని, తమకు అనుకూలంగా ఉండే అధికారులను ఇంటెలిజెన్స్, ఎస్ఐబీ వంటి కీలక విభాగాల్లో నియమించి ఈ అక్రమాలకు పాల్పడ్డారని సిట్ భావిస్తోంది. ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలతో పాటు పలువురు సెలబ్రిటీల ఫోన్లను ట్యాప్ చేయడం వెనుక భారీ కుట్ర ఉందని దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. దీనిపై సిట్ అధికారులు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు సమాచారం. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా వందలాది మంది బాధితుల వాంగ్మూలాలను, బలమైన ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలను సిట్ సేకరించింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారంతో బెదిరింపులకు పాల్పడి, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో విరాళాలు సేకరించారన్న ఆరోపణలకు సంబంధించి ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇచ్చిన వాంగ్మూలం ఈ కేసులో అత్యంత కీలకంగా మారనుంది. ఛార్జ్షీట్ను పటిష్ఠంగా రూపొందించేందుకు సుప్రీంకోర్టు న్యాయనిపుణుల సలహాలు కూడా తీసుకున్నారు. కేసీఆర్ ను ప్రధాన సూత్రధారిగా పేర్కొంటూ, మావోయిస్టుల పేరిట నంబర్లకు అనుమతిచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఈ వ్యవహారంలో సహకరించిన ప్రైవేటు వ్యక్తుల పేర్లను కూడా ఛార్జ్షీట్లో చేర్చనున్నట్లు సమాచారం. మరోవైపు, దర్యాప్తు వివరాలు బయటకు పొక్కుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల పోలీసు ఉన్నతాధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

తెలంగాణ కాంగ్రెస్కు కొత్త ఇంచార్జ్!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్ లో కీలక మార్పు. ఏఐసీసీ అనూష మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ ఉండేవారు. ఇప్పుడు ఆమె స్థానంలో కర్ణాటక కు చెందిన సీనియర్ నేత బిఎం సందీప్ ను కొత్త ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణం ఈ నియామకం అమల్లోకి వస్తుందని హై కమాండ్ స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా మీనాక్షి నటరాజన్ అందుబాటులో లేరు. ఆమె ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లారు. అందుకే తెలంగాణలో ఇన్చార్జి పోస్ట్ ఖాళీగా ఉంది. ఇప్పుడు ఆ పోస్టులో సందీప్ ను నియమించారు.

మంచి అనుభవం..

కర్ణాటకలోని చిక్కమగులూరు ప్రాంతానికి చెందిన సందీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సొంత రాష్ట్రానికి చెందిన నాయకుడు కావడంతో పాటు జాతీయస్థాయిలో ఏఐసీసీ కార్యదర్శిగా, మహారాష్ట్ర సహా కీలక



రాష్ట్రాల వ్యవహారాలను పర్యవేక్షించిన అనుభవం ఆయనకు ఉంది. ముఖ్యంగా తెలంగాణ రాజకీయాలు, ఇక్కడి నాయకత్వం ఆయనకు కొత్త కాదు. గతంలో ఉమ్మడి ఏపీకి సంబంధించిన సంస్థాగత బాధ్యతలు నిర్వహించడంతో పాటు టిపిసిసి కమిటీల కూర్పులో ఆయన కీలకంగా వ్యవహరించారు.

అంతర్గత పరిణామాలతో..

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ లో అంతర్గత పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సీనియర్ నేతలు, మంత్రుల మధ్య అంతర్గత విభేదాలు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం పై ఏఐసీసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సభ్యత్వం కూడా తెలంగాణ నేతలు తీరుతోనే చేజారిపోయిందన్న భావన ఉంది. ప్రస్తుతం విదేశాల్లో చదువులకు గాను ఆమె వెళ్లారు. దీంతో పార్టీలో క్రమశిక్షణను కాపాడడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, టిపిసిసి సంస్థ గత విభాగానికి మధ్య బలమైన వారధిగా పనిచేసే సమర్థవంతమైన నేత కోసం అధిష్టానం అన్వేషించింది. సౌమ్యుడు, అందర్నీ కలుపుకుపోయే తత్వం ఉన్న నేతగా పేరు ఉన్న సందీప్ ను పూర్తిస్థాయి ఇన్చార్జిగా నియమించడం ద్వారా.. తెలంగాణ కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టవచ్చని హైకమాండ్ భావిస్తోంది. అయితే తెలంగాణ కాంగ్రెస్ అంటేనే ఒక రకమైన విభేదాల పర్వం. అటువంటిది అక్కడ పార్టీని ఎలా గాడిలో పెడతారో చూడాలి.

కవిత దూకుడు!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ సెగలు..

కవిత కామెంట్స్ తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో సెగలు పుట్టించాయి. దీనిపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఎదురుదాడికి దిగారు. కవిత లేవనెత్తిన అంశాలపై సాంకేతిక వివరణలు ఇస్తూనే.. ప్రధానంగా ఆమెపై సీఎం రేవంత్ రెడ్డి ముద్ర వేసేందుకు ప్రయత్నం చేశారు. మల్లన్న సాగర్ కు కేంద్ర జల సంఘం, జిఎస్ఐ అనుమతులు ఉన్నాయని.. నిమ్స్ ఉద్యోగుల మేలు కోసం ఈపీఎఫ్ నిర్ణయం తీసుకున్నారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. అదే సమయంలో రహస్య విజిలెన్స్ నివేదికలు కవిత చేతికి ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. అవి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్టు లేనని.. ఆమె కాంగ్రెస్కు నాలుగో అనుబంధ సంస్థ అని.. రేవంత్ రక్షణ సేనగా అభివర్ణించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్స్..

మరోవైపు కవితపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు ప్రవీణ్ కుమార్. 2010– 2012 మధ్యకాలంలో ఆడికోర్ ఇన్ఫ్రా అనే కంపెనీలో రేవంత్ రెడ్డి, కవిత, సూదిని సృజన్ రెడ్డి డైరెక్టర్లుగా పని చేశారని.. ఒకే చిరునామాతో 30 కంపెనీలు పెట్టారని ప్రవీణ్ కుమార్ కొన్ని పత్రాలను ప్రస్తావించారు. కవిత రాజకీయ సన్యాసం తీసుకోవాలని.. గులాబీ పార్టీ నేతలపై చేస్తున్న నిరాధార ఆరోపణలపై న్యాయ పరమైన చర్యలు



తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆయన హెచ్చరించారు. ప్రతిపక్షంగా అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన కవిత.. కేవలం బి ఆర్ ఎస్ నేతలను మాత్రమే టార్గెట్ చేసుకోవడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని గులాబీ పార్టీ నాయకత్వం చెబుతోంది.

సరిగ్గా సమాధానం ఇవ్వలేక..

కల్వకుంట్ల కవిత గులాబీ పార్టీ పెద్దలను ఇరుకున పట్టేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. ముఖ్యంగా ఆమె హరీష్ రావు పై నిప్పులు చెరుగుతున్నారు. గులాబీ పార్టీ నేతలు ఆరోపణల లోతుల్లోకి వెళ్లి సమగ్ర సమాధానాలు ఇవ్వడం కంటే.. ఆమెను రేవంత్ ఏజెంట్గా చిత్రీకరించి.. న్యాయపరమైన పోరాటాలు అంటూ బెదిరింపు ధోరణికి దిగుతుండడం మాత్రం చర్చకు దారి తీస్తోంది.

సిక్కోలు జడ్పీ సెగలు!

(మొదటి పేజీ తరువాయి)

అటువంటి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవిని దక్కించుకునేందుకు ఆశావాహులు పోటీపడుతున్నారు. కూటమి పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. మొత్తం 30 జడ్పిటిసి స్థానాలకు గాను కూటమి 29 చోట్ల గెలిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయింది. అయితే జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి కోసం... టిడిపి నుంచి తమ్మినేని సుజాత, జనసేన నుంచి కొరికాన భవాని, బిజెపి నుంచి సిరిపురం త్రివేణి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈనెల 23న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో జిల్లాకు చెందిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడు నిర్ణయం కీలకం కానుంది.

ఏకపక్ష విజయం..

జిల్లా వ్యాప్తంగా 30 జెడ్పిటిసిలు ఉండగా కూటమి ఏకపక్షంగా 29 స్థానాల్లో విజయం సాధించింది. ఒక విధంగా చెప్పాలంటే వార్ వన్ సైడ్ గా ఉంది. కానీ ఇప్పుడు చైర్ పర్సన్ పదవి సర్దుబాటు ఇబ్బందికరంగా మారుతోంది. మూడు పార్టీల ఆశావహుల మధ్య గట్టి పోటీ నెలకొంది. తెలుగుదేశం పార్టీ తరపున ఆమదాలవలస జడ్పిటిసి తమ్మినేని సుజాత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈమె ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సమీప బంధువు. దీంతో ఆమె కోసం రవికుమార్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన నుంచి లక్ష్మీ నర్సు పేట నుంచి జడ్పిటిసి సభ్యురాలిగా గెలిచిన భవాని పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈమె భర్త రవికుమార్ శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఉన్నారు. ఇంకోవైపు బిజెపి నుంచి హిరమండలం నుంచి గెలిచిన సిరిపురం త్రివేణి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈమె భర్త తేజేశ్వరరావు ప్రస్తుతం బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

ఇంతవరకు రాని స్పష్టత..

ఈనెల 23న జడ్పీ చైర్ పర్సన్ పదవీ ప్రమాణ స్వీకారం జరగనుంది. కానీ ఇంతవరకు చైర్పర్సన్ విషయంలో స్పష్టత రాలేదు. అయితే ఇప్పుడు కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర మంత్రి కీలకంగా మారారు. వీరు ఇచ్చే సూచనలతోనే పార్టీ హైకమాండ్ ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో జిల్లా పై పొట్టు పోకుండా తెలుగుదేశం పార్టీకే పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. అదే సమయంలో జనసేనతో పాటు బిజెపి పట్టుబడుతుండడంతో ఇక్కడ పూర్తి రోజురోజుకు పెరుగుతోంది. మరి ఎలాంటి నిర్ణయం రాబోతుందో చూడాలి.

నూతన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల నియామకం



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా, ఆరు గ్రామాలకు నూతన గ్రామ శాఖ అధ్యక్షులను నియమించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు, మర్రిగూడ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మండల కమిటీ సభ్యులు కలిసి, నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందించారు. వట్టిపల్లికి బూరెల బిక్షపతి, తమ్మడపల్లికి జిల్లా శివ, తిరుగండ్లపల్లికి ఆయిలి రమేష్, కొండూరుకు కర్నాటి నర్సింహా, భీమనపల్లికి జిల్లా శంకర్, కమ్మగూడకు గొల్లపూడి అజయ్‌లను గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నందికొండ లింగారెడ్డి, జంగిలి రవి, సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య, ప్రధాన కార్యదర్శులు అయితపాక జంగయ్య, రావుల రాములు, పగడాల లింగయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, జమ్మల వెంకటేష్‌తో పాటు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మరసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..

ప్రభావం వల్ల రైతాంగంతో పాటు పలు కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి తెలిపారు. తీర ప్రాంతంలో భవిష్యత్తులో తుపాన్లను తట్టుకునేలా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి త్వరగా సమగ్ర నివేదిక సమర్పించి, తక్షణ సాయం అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించింది. ఆకస్మిక వరదల కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ స్తంభాలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. అయితే, ప్రభుత్వం ముందస్తుగా కాలువలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల నష్టం తీవ్రత చాలావరకు తగ్గిందని పేర్కొంది. అర్నబ్ తుపానుతో పోలిస్తే మురసు తీవ్రత వల్ల తూర్పుగోదావరి జిల్లాలో 80 శాతం, ఏలూరు జిల్లాలో 90 శాతం వరకు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపింది. మామిడి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని వివరించింది. పత్తి రైతులకు బీమా ప్రీమియం ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది బీమా చేసుకోలేకపోయారని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అధిక పరిహారం ఇచ్చేలా చూడాలని సూచించింది. బాధితులకు నెల రోజుల్లో మూడుసార్లు రేషన్ పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, గిరిజనులకు ప్రత్యేక సాయం అందించే అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని పేర్కొంది. చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని బృందం రెండుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లోని సుమారు 60 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసింది. చీరాల, బాపట్ల, పర్చూరు, చిలకలూరిపేట, సూరప్పగూడెం, నిడమర్రు తదితర ప్రాంతాల్లో పంట పొలాలు, కాలువలు, రోడ్లు, విద్యుత్ వ్యవస్థ, మత్స్యకారుల బోట్ల నష్టాన్ని నేరుగా పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక అంచనాల ప్రకారం మురసు తుపాను వల్ల రాష్ట్రంలో రూ.2,484 కోట్ల మేర ఆస్తి, పంట నష్టం జరిగింది. ఇందులో 1,385 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతినడంతో రూ.888 కోట్ల నష్టం వాటిల్లింది. వ్యవసాయ రంగంలో 1,43,617 హెక్టార్లలో పంటలు పాడైపోయి, 1,86,063 మంది రైతులకు రూ.875 కోట్ల మేర నష్టం సంభవించింది. ఉద్యాన రంగంలో 6,756 హెక్టార్లలో పంటలు దెబ్బతిని రూ.337 కోట్ల నష్టం వాటిల్లింది. విద్యుత్ రంగంలో 10,192 హెచ్‌టీ (11 కేవీ) స్తంభాలు, 6,442 ఎల్‌టీ స్తంభాలు, 1,448 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 3,859 ఇళ్లు ధ్వంసమయ్యాయి.

పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) / అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) కళాశాలలో ఖాళీగా ఉన్న మూడు అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అటెండర్ (01), స్వీపర్ (01), వాచ్‌మెన్ (సెక్యూరిటీ గార్డు) (01) పోస్టులను అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తమ దరఖాస్తులను అవసరమైన వివరాలతో కల్వకుర్తి ప్రభు త్వ ఐటీఐ / ఏటీసీ కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా దరఖాస్తులు అందజేయాలని, మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె. జయమ్మ తెలిపారు.



డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : అపర భగీరథుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినోత్సవ సందర్భంగా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాయకులు మంత్రి ని కలిసి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ విద్యాసంస్థల చైర్మన్ సీనియర్ అడ్వకేట్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ తొండపు శ్రీనివాసరావు పట్నాయక్ వెంకటేశ్వరరావు హరీష్ కొంగర మాధవరావు బ్రహ్మారెడ్డి పవన్ సందీప్ తదితరులతో పాటు డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో కురుమ సంఘం ఎన్నికల హోరు..


అరిగే లక్ష్మయ్యకు ఘన విజయం!

అధిక మెజార్టీతో అధ్యక్షుడిగా ఎన్నిక.. నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో మల్లికార్జున కురుమ సంఘం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. సంఘం నాయకత్వం



కోసం జరిగిన ఈ ఎన్నికల్లో సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో అరిగే లక్ష్మయ్య అధిక మెజార్టీతో ఘన విజయం సాధించి నూతన నాయకుడిగా ఎన్నికయ్యారు. విజయం సాధించిన అరిగే లక్ష్మయ్యకు గ్రామస్తులు, కురుమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అరిగే లక్ష్మయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి విజయం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కురుమ సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సంఘంలోని పెద్దల సలహాలు, యువత సహకారంతో ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. అనంతరం బీరప్ప ఆలయం వద్ద రాష్ట్ర కురుమ సంఘ యువ చైతన్య కమిటీ ఉపాధ్యక్షుడు కేమిడి ఉపేందర్‌ను కురుమ సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, మహిళలు, యువకులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా డా. షామిలి -- డా. సుజయ్‌ల నిశ్చితార్థ వేడుక..

హాజరైన అతిథులకు ఈ. శ్రీనివాస్ గౌడ్ కుటుంబం కృతజ్ఞతలు....



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి హైదరాబాద్: ఎమ్మెల్యే, ఎంపీ కాలనీ క్లబ్ లో నిర్వహించిన ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్ గౌడ్ కుమార్తె డా. షామిలి, డా. సుజయ్‌ల నిశ్చితార్థ వేడుక ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విచ్చేసిన బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, నాయకులు, శ్రేయోభిలాషులు కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని మన్నించి వేడుకకు హాజరై, నూతన జంటను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఈ. శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అతిథుల రాక తమ కుటుంబానికి ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని అందించిందని పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 సోమవారం 16-11-2026

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా డోకూరి ప్రభాకర్ రెడ్డికి అవకాశం కల్పించాలి

ఎమ్మెల్యే కు వెల్జాల్ కాంగ్రెస్ నాయకుడు అజీజ్ విజ్ఞప్తి



క్రైమ్ మిర్రర్
కల్వకుర్తితలకొండపల్లి): ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డోకూరి ప్రభాకర్ రెడ్డికి కేటాయించాలని వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు ఎం.ఏ. అజీజ్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ బలోపేతానికి డోకూరి ప్రభాకర్ రెడ్డి విశేషంగా కృషి చేశారని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన నాయకుడని కొనియాడారు. కష్టకాలంలోనూ పార్టీని వీడకుండా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన ఆయన సేవలను పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తున్న డోకూరి ప్రభాకర్ రెడ్డికి ఈసారి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఆయనకు అవకాశం కల్పించడం ద్వారా తలకొండపల్లి మండల కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని, పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అజీజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి డోకూరి ప్రభాకర్ రెడ్డికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ వేదికగా యరగండ్లపల్లి సర్పంచ్‌కు జాతీయ పురస్కారం

గ్రామాభివృద్ధి, ప్రజాసేవకు దక్కిన జాతీయ గుర్తింపు..

ఉత్తమ సర్పంచ్‌గా వల్లంల సంతోష్ యాదవ్‌కు అవార్డు



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, గ్రామస్థాయిలో చేపట్టిన సేవలతో యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని కరోల్‌బాగ్ గద్వాల్ భవన్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో, నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారాన్ని ప్రధానం చేశారు. అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా, పురస్కారాన్ని అందుకోవడం యరగండ్లపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే గ్రామ ప్రజల అత్యవసర వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అంబులెన్స్ సౌకర్యం కల్పించడం ఆయన సేవా ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలిచింది. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, పోలియో చుక్కల పంపిణీ వంటి కార్యక్రమాల్లో సంతోష్ యాదవ్ చొరవ చూపారు. మహిళా సాధికారత, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించడంతో పాటు పారిశుధ్యం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. రైతుల సంక్షేమం, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా టోర్నమెంట్లు నిర్వహించడం, క్రీడాకారులను ప్రోత్సహించడం వంటి, కార్యక్రమాలతో సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేస్తూ తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు వీబీ-గ్రామ్‌జీ కేంద్ర బృందం యరగండ్లపల్లిని సందర్శించడం కూడా, గ్రామానికి లభించిన గుర్తింపుగా పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వివిధ రంగాల్లో చేపట్టిన సేవా, కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించడంతో యరగండ్లపల్లి గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పురస్కారం వ్యక్తిగత గుర్తింపే కాకుండా, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీ వేదికగా జాతీయ పురస్కారాన్ని అందుకోవడంతో, యరగండ్లపల్లి పేరు మరోసారి జాతీయ స్థాయిలో ప్రస్తావనకు వచ్చింది.

జనగామ జిల్లా కోశాధికారి, ముఖ్య సలహాదారులుగా విజయ్,శ్రీనివాస్ నియామకం

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

మరికుక్కుల వెంకటయ్యను శాలువాతో సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక



క్రైమ్ మిర్రర్,జనగామ:- జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర చెస్ట్ హాస్పిటల్ పైన హాల్లో జిల్లా ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జనగామ జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా రామచంద్ర గూడెం గ్రామానికి చెందిన పోరెళ్ళ శ్రీనివాస్ ను జనగామ జిల్లా ముఖ్య సలహాదారుగా,యామంకి విజయ్ ను జిల్లా కోశాధికారిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకం తో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని జిల్లా కమిటీ ఆదేశా నుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర ,జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

శాలువాతో సన్మానం

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితికి 2021 సం.లో భువనగిరి శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందజేసిన రఘునాథ్ పల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన మరికుక్కుల వెంకటయ్య గారిని శాలువాతో సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉల్లెంగుల వెంకటేశ్వర్లు,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు దివ్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి,జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు,జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు తదితరులు పాల్గొన్నారు

బీహెచ్ఈఎల్ లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

ప్రేమ, శాంతి, సోదరభావమే ప్రవక్త మహమ్మద్ బోధించిన గొప్ప సందేశం

మత సామరస్యం, ఐక్యతతో సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 15: బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ కమ్యూనిటీ సెంటర్‌లో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీస్ మెసేజ్ ఫౌండేషన్ (పీఎంఎఫ్) అధ్యక్షులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ సిరాజ్ ఉర్ రెహమాన్ ప్రత్యేక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా సిరాజ్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం, సహనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. సమాజంలో మత సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. మిలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, సోదరభావం, ఐకమత్యంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అన్ని మతాలు ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవాన్ని బోధిస్తాయని, సమాజంలో సోదరభావం వెల్లివిరియాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మునీర్, కార్యదర్శి రియాజ్ బాషా, బీహెచ్ఈఎల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు రెహమాన్, మైనారిటీ నాయకులు అజీముద్దీన్, బాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణగిరి పాదాల గుట్టపై గురు గ్రహ శివలింగం, విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన

గ్రహదోష నివారణ కోసం ప్రత్యేక యంత్రాలతో నంది సమేతంగా శ్రీ గురు గ్రహ శివలింగ ప్రతిష్ఠ





దివంగత తమ్మన్నగారి వంశీధర్ రెడ్డి, శ్రీమతి వాణి దంపతుల కుమార్తె అంజలి రెడ్డి తాత కందివనం నర్సింహారెడ్డి ఆశీర్వాదంతో, పెద్దబావి పోచయ్య (ఖానాపూర్ కార్తీక్) సతీమణి స్నేహ దంపతుల కుమార్తె బృంద, కుమారుడు వశిష్ఠల సహకారంతో విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. ఈ విగ్రహాన్ని శిల్పి రాఘవేందర్ చారి రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, గ్రామ పెద్దలు ఆర్. రామలక్ష్మయ్య, ముదిరాజ్ జంగయ్య, భూపతి రెడ్డి, ఆర్. రాజు, మాజీ సర్పంచ్ రాంచందర్, ఆర్. జంగయ్య, శ్రీశైలం గౌడ్, హరికృష్ణ, రాములు గౌడ్, వెంకటేశ్ గౌడ్, బైందర్ల జగదీశ్, శ్రీనివాస్, మరాఠి వెంకటేశ్, చరణ్, శేఖర్, ఆంజనేయులు, సుధాకర్ తదితరులు పాల్గొననున్నారు.ఈ పవిత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : సనాతన పురాతన ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడాలనే సంకల్పంతో శంకర్‌పల్లి పట్టణంలోని కృష్ణగిరి పాదాల గుట్టపై నేడు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు.బీజేపీ ఎండోమెంట్స్ సెల్ ధార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రహదోష నివారణ కోసం శ్రీ గురు గ్రహ శివలింగం, విజయ గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆలయ కార్యక్రమాల నిర్వాహకులు ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ.. గత సంవత్సరం మార్చి 23, 24 తేదీల్లో శ్రీ రాధాకృష్ణ ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జూన్ నెలలో దివంగత సాయిలు, పద్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీరాములు, నరేష్ కుమార్, కుమార్తెలు నాగమణి, కళావతి సహకారంతో పౌర్ణమి రోజున నాని పంతులు వేదమం త్రోచ్చారణల మధ్య కృష్ణగిరి పాదాల గుట్టపై శ్రీకృష్ణ పాదాలను ప్రతిష్ఠించినట్లు వివరించారు.సుమారు 400 నుంచి 500 సంవత్సరాల క్రితం ఈ గుట్టపై ఉన్న స్వామివారి పాదాలు కనుమరుగయ్యాయని, తిరిగి అదే పవిత్ర స్థలంలో శ్రీకృష్ణ పాదాలను పునఃప్రతిష్ఠించే భాగ్యం తమ కుటుంబానికి కలగడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొ న్నారు. ఇందులో భాగంగా భక్తుల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ రుద్ర యంత్రం, గురు గ్రహ యంత్రం, శీతల యంత్రం, ధన్వంతరి యంత్రాలతో కూడిన నందీ సమేత శ్రీ గురు గ్రహ శివలింగాన్ని ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు.అలాగే



రాయసముద్రం చెరువు వద్ద ఘనంగా ఛట్ పూజ వేడుకలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 15: రామచంద్రాపురం పరిధిలోని రాయసముద్రం చెరువు వద్ద నిర్వహించిన ఛట్ పూజ వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఛట్ పూజను జరుపుకుంటున్న భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఛట్ పూజ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, సూర్యభగవానుడిని ఆరాధిస్తూ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అప్పల భాస్కర్, సంజయ్ సింగ్, సన్నీ, రాజ్ కుమార్, అమిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసి కుమారుడి వివాహానికి

ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సంతోష్ గౌడ్ వివాహ వేడుకకు హాజరుకావాలని ఆహ్వానం




గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తన కుమారుడు సంతోష్ గౌడ్ వివాహ శుభకార్యానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. ఈ నెల 22వ తేదీన జరగనున్న వివాహ వేడుకను పురస్కరించుకొని హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి, తన కుమారుడి వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన కుటుంబ శుభకార్యానికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. చంద్రబాబు నాయుడును స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం పట్ల ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

అవకాశవాదంతోనే విభజిత రాజకీయాలు

- సంఘం అంటే వనభోజనాలు కాదు.. కాపులందరి ఐక్యత కోరుకోవడం
- రాబోయే ఎన్నికల్లో ఖమ్మం కార్పొరేషన్ కైవసం దిశగా కాపులు కదలాలి
- మేకల సంగయ్య కాపు సంఘానికి కూడబెట్టిన ఆస్తులపై వివరణ ఇవ్వాలి
- కార్తీక వన సమారాధనలో తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ
- ఏపీ నుంచి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు
- ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: అవకాశవాదం, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొందరు విభజిత రాజకీయాలకు పూనుకుని పిచ్చివాగుడు వాగుతున్నారని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల(ఆర్జీసీ) కృష్ణ మండిపడ్డారు. సంఘం అంటే ఒకచోట చేరి భోజనాలు చేయడం కాదని, విడిపోయినా కూడా కాపులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడమని ఉద్ఘాటించారు. ఆదివారం ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో అట్టహాసంగా నిర్వహించిన మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవం కృష్ణ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, మున్నూరు కాపు జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేదికకు అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ వన భోజనాలు నిర్వహించి గొప్పలు చెప్పుకునే నాయకులు ఏనాడు కాపు కులస్తులకు అండగా నిలవలేదని విమర్శించారు. సంఘం అంటే కేవలం భోజనాలు పెడితే సరిపోదని, కాపులకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడే ఒక ధైర్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో ఒక కాపు సంఘ ముద్దుబిడ్డగానే గుర్తించి కేసీఆర్ తనకు ఖమ్మం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని వివరించారు. తనను మనస్ఫూర్తిగా నమ్మిన కారణంగానే ఆయన తన ఇంట్లో బస చేశారని గుర్తు చేశారు. దీన్ని కూడా కొందరు హర్షించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేస్తున్న సమయంలోనూ అనేక రకాలుగా కుట్రలు పన్ని మార్కెట్లో గొడవలు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కాపు కులస్తుడైన వి. హనుమంతరావు కూడా ప్రత్యర్థులకు మద్దతు పలికి తనకు వ్యతిరేకంగా విషం చిమ్మడం విచారకరమని పేర్కొన్నారు. కాపు సంఘం అధ్యక్షుడిగా పని చేసిన మేకల సంగయ్య సంఘం సంక్షేమం కోసం అనేక ఆస్తులను కూడపెట్టారని గుర్తు చేశారు. ఆ ఆస్తులు ప్రస్తుతం కొందరు కబ్జాలో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. సదరు ఆస్తులపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడచిన 11 ఏళ్లుగా ఒకే ఒక్కరు ఆ సంఘానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారని సదరు నాయకుడు వన భోజనాలు తప్ప మున్నూరు కాపుల సంక్షేమంపై ఏనాడు చర్చించిందిలేదని దుయ్యబట్టారు. రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ కైవసమే ప్రధాన ఎజెండా కాపులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో రాపర్తి రంగారావు, నాగమల్లిక పని చేశారని, భవిష్యత్తులోనూ కార్పొరేషన్ వేదికగా మున్నూరు కాపుల నాయకత్వం వర్ధిల్లాలని దిశా నిర్దేశం చేశారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాపు సంఘ నాయకులు శభాసు శ్రీనివాస్ ఎర్ర శ్రీకాంత్ పొదిల దేవేందర్ తదితరులకు సభా వేదిక నుంచి నివాళి అర్పించారు నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

కాపుల శాతం తగ్గడంపై ప్రశ్నించేది ఎవరు..?

మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ, రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాపుల సంఖ్యాబలం 18 శాతంగా ఉందని, తాజాగా ఆ సంఖ్య 3.5 శాతానికి తగ్గిపోయిందని మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఏ సంఘ నాయకుడు ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఏబిసిడి వర్గీకరణ విషయంలో తమకు ఒక శాతం అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఒక ఉద్యమమే లేవనెత్తారని తెలిపారు. అలా ప్రశ్నించిన కారణంగా ప్రస్తుతం సీఎం పరిశీలనలో వారి సమస్య ఉందని పేర్కొన్నారు. అలాంటిది మున్నూరు కాపుల సంఖ్యాబలం తగ్గడంపై ప్రశ్నించకపోవడం వల్లే ప్రభుత్వాలు కాపులను బలహీనం చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ మంత్రివర్గంలో కూడా గతంలో ఐదు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని, తాజాగా తెలంగాణ క్యాబినెట్లో ఒక్క కాపు నేత కూడా లేకపోవడం శోచనీయమన్నారు. అధికార యంత్రాంగంలో క్రమంగా మున్నూరు కాపులు నిర్వీర్యం అవుతున్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా వ్యాపారపరంగా, ఉద్యోగ పరంగా, అనగదొక్కబడుతున్న మున్నూరు కాపు కుటుంబ సభ్యులను మనందరం ఐక్యంగా పోరాడి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి కూడా వెనకాడవద్దని తెలిపారు. తోటి నాయకత్వంపై కక్షపూరితంగా వ్యవహరిస్తే ఐక్యత చాటలేరని గుర్తు చేశారు. కాపు కులస్తులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ సమస్య వస్తే పరిష్కారం కోసం ఏకతాటిపై ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రాలు విడిపోయిన రాంబాబు మీ వాడే..

ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు

తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయినా అంబటి రాంబాబు ఎప్పటికీ ఇరు రాష్ట్రాల మున్నూరు కాపు కుటుంబీకుడేనని ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తనపై దాడి చేసిన సమయంలో తెలంగాణ నుంచి కూడా పలువురు కాపు కులస్తులు తనకు ఫోన్ చేసి విచారం వ్యక్తం చేశారని, కారకులపై కఠిన చర్యకు డిమాండ్ చేశారని తెలిపారు. ఇది తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని వివరించారు. ఏ పార్టీలో పని చేసినప్పటికీ కులమనేది ఒక గొప్ప అండ, చెప్పలేనంత మనోధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎన్నో విభేదాలు ఉన్నప్పటికీ కాపులం ఐక్యంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు ఐక్యం కాకపోతే ఈ సమాజంలో కాపులను లెక్కచేయరన్నారు. ఆర్ జె సి కృష్ణ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఈ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. ఏ పార్టీలో పని చేసినా నిజమైన సేవ చేసే వాడే మున్నూరు కాపు గర్వంగా చెప్పారు. ఏ సమయంలో ఎలాంటి ఆపద వచ్చిన కాకితో కబురంపితే వచ్చి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన ఉత్సవానికి నీరజారెడ్డి యాంకర్ గా వ్యవహరించగా సింగర్ సంపత్ సినీ గీతాలతో అలరించారు. మన తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింపజేసేలా చూపిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే హర్షిత, కీర్తన చిన్నారుల భరతనాట్యం అబ్బురపరిచింది. మొత్తం మీద సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్, వైసిపి అవనిగడ్డ అధ్యక్షుడు కడవకొల్లు నరసింహారావు, ఖమ్మం సుడా మాజీ చైర్మన్, కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు విజయకుమార్, సలహాదారు లక్కినేని రఘు, గౌరవాధ్యక్షుడు బచ్చు మధు, అడ్వైజర్ ఆకుల మూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వర్లు, మూలగుండ్ల శ్రీహరి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాపు సంఘం ట్రెజరర్ పిన్ని కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లక్కినేని సుధీర్, కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ మడూరి సైదారావు, నగర అధ్యక్షుడు కనకం భద్రయ్య, మహిళ అధ్యక్షురాలు రంగరాజు ఊర్మిళ, యూత్ ప్రెసిడెంట్ మాటేటి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్ర జ్ఞానేశ్, జేఏసీ జిల్లా ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు, నాయకులు రాపర్తి రాజా, నరాల నరేష్, తోట కనకారావు, రాకం శ్యామ్, పెద్దిబోయిన నాగరాజు, మాటేటి రవి, బండి నవీన్, వెన్న పండు, పత్తి శ్రీనివాస్, ఆకుల లక్ష్మి, రాధిక, సరస్వతి, మాటేటి రామారావు, హరినాథ్ పాల్గొన్నారు. అలాగే గౌడ సంఘ నేత కత్తి నెహ్రూ గౌడ్, పద్మశాలి సంఘ నేత బొమ్మ రాజేశ్వరరావు ఈ వన సమారాధనలో సంఘీభావం పలికారు



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రశంసనీయం

బీజేపీ సీనియర్ నాయకుడు కాంచి మహేందర్

బాలానగర్, నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్): మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలానగర్, చింతల్‌లోని ఆర్.ఎన్.సి. ఆసుపత్రుల చైర్మన్, నిర్వహణ సంచాలకులు డాక్టర్ సి. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ సి. రమేష్‌తో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సొసైటీ ప్రతినిధులను కాంచి మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చే వైద్య సంస్థలు, సామాజిక సంస్థలకు సమాజం నుంచి మరింత ప్రోత్సాహం లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఘు బట్టా రాధేశ్యామ్, సొసైటీ అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షులు ఆకాష్, సంయుక్త కార్యదర్శి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


క్రీడలతోనే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. నిరంతర సాధన, పట్టుదలతో జిల్లా స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ పార్కులో జిల్లా స్థాయి బరువులెత్తే పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు యువతలో ఆరోగ్య కరమైన జీవనశైలిని పెంపొందించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని అందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా బరువులెత్తే క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువ క్రీడా కారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాలపై ఉందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి భావంతులైన క్రీడాకారులకు సరైన శిక్షణ, అవసరమైన సదు పాయా లు కల్పిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ గౌడ్, ముఖ్య సలహాదారు బి. ఆనంద్ రాజ్, అధ్యక్షుడు డి. మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి. గోపాల కృష్ణ గౌడ్, కోశాధికారి బి. ప్రవీణ్, ఉపాధ్యక్షులు చి. శంకర్ గౌడ్, బి. ప్రసాద్ గౌడ్, డి. సాయి సుబ్రహ్మణ్యం, వై. శంకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ఎం. బాలకృష్ణ, రాజశేఖర్, పి. సాగర్, నిర్వహణ కార్యదర్శులు సి. నవీన్ కుమార్, విష్ణు స్వరూప్, సుబ్బరాజు, కె. సుభాష్, మధు గౌడ్, బి. శివకుమార్, ఎ. నరసింహ, కె. మల్లేష్ గౌడ్, ఎస్.ఎస్. రెడ్డి, శ్రీకాంత్ గుప్తా, వినోద్ కుమార్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంఘం కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, జ్ఞాన ప్రకాష్, కొండల్ రావు, రవికుమార్, శేషారెడ్డి, కృపాకర్, టి. శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, సి.పి. మిశ్రా, భీమ్ రెడ్డి, పందిరినాథ్ తదితరులు హాజరై పోటీల నిర్వహణలో భాగస్వాము ములయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

నేడు చండూరులో అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



చండూరు, క్రైమ్ మిర్రర్ఃచండూరులో నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగరాజు, మాళికాపురత్తమ్మ దేవీల విగ్రహ మరియు ధ్వజ స్థంభ ప్రతిష్ఠా మహోత్సవంలు, మహాపడి పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం తెల్లవారు జామున మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తొలిసారిగా ఆలయంలో అయ్యప్ప మాల ధారణ గావించారు. అనంతరం ప్రతిష్ఠా విగ్రహాలను చండూరు పుర వీధుల గుండా పొలిమేర వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. కేరళ వాయిద్యాలతో కోలాటాలు మహిళల మంగళహారతుల నడుమ నభూతో నభవిష్యత్తుగా సాగింది. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జలాధివాసానికి భక్తులు ప్రతి ఇంటి నుంచి ఒక బిందెడు నీళ్లు తీసుకొచ్చారు. ఆదివారం యాగశాల ప్రవేశం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షీరాధివాసము, ధాన్యాధివాసము, ఫలపుష్ప, శయ్యాధివాసములు నిర్వహించారు. ధాన్యాధివాసానికి ప్రతి ఇంటి నుంచి భక్తులు శేరుంభావు ఆపై శక్తి మేరకు బియ్యం, క్షీరాధివాసానికి పాలు తీసుకొచ్చారు. రాత్రి రమణ గురుస్వామిచే భక్తి గీతాలాపన జరిగింది. సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ, పరివార దేవతలు మరియు యంత్ర ప్రతిష్ఠాపనములు నిర్వహిస్తున్నారు. ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతున్న 14,15,16 తేదిలలో మధ్యాహ్నం వేళలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు హాజరవుతున్నారు. 18 సాయంత్రం దేవాలయ పదునెట్టాంబడికి మహాపడి పూజా కార్యక్రమమము నిర్వహించనున్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ఇప్పటికే చండూరు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతిష్ఠాపన మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు తెలిపారు. విరాళాలు ఇవ్వాలనుకుంటున్న దాతలు 9440481414 కు సంప్రదించాలని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ, చిరువెల్లి హరికిషన్ శర్మ, చిరువెల్లి అజయ్ శర్మలచే ప్రతిష్ఠా మహోత్సవం ప్రత్యేక పూజలు సాగుతున్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 16-11-2026



పోలిసింగ్‌లో అత్యుత్తమ విధానాల అధ్యాయనమానికి భారత్ దర్శన్(ఇతర రాష్ట్రాలకు) బయలుదేరిన తెలంగాణ ప్రొబేషనరీ డీఎస్పీలు




గండిపేట(క్రైమ్ మిర్రర్): ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇటీవల ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న తెలంగాణకు చెందిన ప్రొబేషనరీ డీఎస్పీ అధికారులు పోలీసింగ్‌లో అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలు, ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసేందుకు వారం రోజుల స్టడీ టూర్‌కు ఆదివారం బయలుదేరారు. నంబర్ 16 నుంచి 21వ తేదీ వరకు కొనసాగనున్న ఈ అధ్యయన పర్యటన కోసం రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో మూడు బృందాలుగా అధికారులు బయలుదేరారు. తెలంగాణ ప్రభుత్వ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఒక బృందం మహారాష్ట్రలోని పూణే, ముంబై, నాసిక్ నగరాలను, రెండో బృందం కర్ణాటకలోని మైసూర్, బెంగళూరు నగరాలను, మూడో బృందం తమిళనాడులోని చెన్నై నగరాన్ని సందర్శించనున్నాయి. ఈ మూడు బృందాలకు లైజర్ అధికారులుగా డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు(మహారాష్ట్ర), డీఎస్పీ రామారావు(కర్ణాటక), డీఎస్పీ అమృతరెడ్డి(తమిళనాడు) వ్యవహరిస్తున్నారు. ఈ స్టడీ టూర్‌లో భాగంగా ఆయా నగరాల్లోని పోలీస్ కమిషనరేట్లు, వివిధ పోలీసు విభాగాల పనితీరు, ఆధునిక నేరాల నియంత్రణ, సైబర్ నేరాల దర్యాప్తు విధానాలు, సైబర్ క్రై మ్ ల్యాబ్‌లు, ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, శాంతిభద్రతల నిర్వణ తదితర అంశాలను ప్రొబేషనరీ డీఎస్పీలు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.

నాలుగు నగరాలు, మూడు పోలీస్ అకాడమీలు...

ముఖ్యంగా ముంబై, పూణే, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో అమలవుతున్న ఆధునిక పోలీసింగ్ విధానాలు, నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని తెలంగాణ పోలీసింగ్‌లో అన్వయించుకునే దిశగా ఈ పర్యటన దోహదపడనుంది. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ద్వారా ఎంపికైన పోలీసు అధికారుల శిక్షణలో భాగంగా ఇలాంటి స్టడీ టూర్‌ను తొలిసారిగా ప్రవేశపెట్టడం విశేషం. ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అఖిలాష బిస్ట్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసి, అవసరమైన ఏర్పాట్లు చేశారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా యువ పోలీసు అధికారులకు ఇతర రాష్ట్రాల పోలీసింగ్ అనుభవాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న విధానాలపై అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్తులో సమర్థవంతమైన, ప్రజా అనుకూలమైన పోలీసింగ్‌ను అందించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు లభించనున్నాయి.

ఓం నగర్ హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా -- నీరుడు సర్వేష్ ముదిరాజ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కిస్మత్‌పూర్ 122వ డివిజన్ పరిధిలో ఉన్న ఓం నగర్ కాలనీ శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీరుడు సర్వేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓం నగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ ఆలయం భక్తులకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల ప్రోత్సాహం, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

సబ్బండ వర్గాల సంస్కృతికి ప్రతీక పటాన్‌చెరు

- భిన్న సంస్కృతులు.. విభిన్న సంప్రదాయాలు..
- భక్తి పారవశ్యంలో ఛట్ పూజా వేడుకలు
- అన్ని వర్గాల ప్రజలను గౌరవించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్కారం
- ఉత్తర భారతీయుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కృషి -- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సాకి చెరువు వేదికగా అంగరంగ వైభవంగా ఛట్ పూజా ఉత్సవాలు ప్రారంభం
- మైత్రి మైదానంలో భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, గాయని కావ్య సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణ
- జై ఛట్టి మయ్యా నినాదాలతో మార్మోగిన మైత్రి మైదానం..
- వేలాదిగా తరలివచ్చిన ఉత్తర భారతీయులు








పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 15: సబ్బండ వర్గాల సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా.. భిన్న భాషలు, విభిన్న ప్రాంతాలు, వైవిధ్యమైన ఆచార వ్యవహారాలకు సముచిత గౌరవం కల్పిస్తూ సామాజిక సామరస్యానికి పటాన్‌చెరు నియోజకవర్గం ప్రతీకగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదరించడం, వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్కారమని పేర్కొన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా మహోత్సవాలు ఆదివారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు వేదికగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మైత్రి మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరి, జాగరణ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఛట్ పూజ కోసం సాకి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో ప్రముఖ భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, ప్రముఖ గాయని కావ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ మధురమైన గాత్రంతో ఆలపించిన పాటలు, సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. వేలాదిగా తరలివచ్చిన ఉత్తర భారతీయులు సంగీత విభావరిని ఆస్వాదిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జై ఛట్టి మయ్యా.. ఛట్ మయ్యా కీ జై అంటూ చేసిన నినాదాలతో మైత్రి మైదానం మార్మోగిపోయింది. పండుగ వాతావరణంతో పరిసర ప్రాంతాలన్నీ సందడిగా మారాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఉపాధి, వ్యాపార, ఉద్యోగ అవకాశాల కోసం ఉత్తర భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పటాన్‌చెరు ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని, స్థానిక ప్రజలతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. పటాన్‌చెరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, ఇక్కడ నివసిస్తున్న ప్రతి ఒక్కరినీ తమ కుటుంబ సభ్యులుగానే భావిస్తామని స్పష్టం చేశారు. ప్రాంతం, భాష, మతం, కులం అనే భేదాలు లేకుండా అందరికీ సమాన గౌరవం, సముచిత ప్రాధాన్యత కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. ఉత్తర భారతీయుల సంక్షేమం, అభివృద్ధి, వారి అవసరాల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఛట్ పూజ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతి ఆరాధనకు, సూర్యభగవానుడిపై భక్తికి, కుటుంబ క్షేమం, ఆరోగ్యం, సుఖసంతోషాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచే గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని అన్నారు. తరతరాలుగా వస్తున్న పవిత్ర ఆచారాలను భావితరాలకు పరిచయం చేయడంతోపాటు, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలను స్వేచ్ఛగా జరుపుకునేలా ప్రోత్సహించడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని పండుగలను, అన్ని వర్గాల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉత్తర భారతీయులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా వేడుకలకు అవసరమైన సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. గత 20 సంవత్సరాలుగా పటాన్‌చెరు వేదికగా ఛట్ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో వేడుకలకు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, వేలాదిగా తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

గంధంగూడ వాసవి ఆలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గంధంగూడలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. స్వామివారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా సుమారు 40 జంటలు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. వేదమంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాల మధ్య దంపతులు స్వామివారిని భక్తితో కొలిచి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలను విజయవంతం చేశారు. వ్రత పూజలు ముగిసిన అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే సుమారు 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారం, దాతల తోడ్పాటుతో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులంతా సమిష్టిగా పనిచేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు, ఆర్థికంగా సహకరించిన దాతలకు, కమిటీ సభ్యులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పెబ్బేరులో నేడు పెన్షన్ ప్రొసీడింగ్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ



వనపర్తి నవంబర్ 16 క్రైమ్ మిర్రర్ : వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల ప్రొసీడింగ్స్‌తో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన చేతుల మీదుగా నూతన పెన్షన్‌దారులకు ప్రొసీడింగ్స్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు పెబ్బేరు పట్టణంలోని స్నేహ చికెన్ సెంటర్ పక్కన ఉన్న వీఏ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తారు అర్హులైన లబ్ధిదారులందరూ హాజరై ప్రొసీడింగ్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకోవాలని పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.



రాజేంద్రనగర్ పత్తికుంట వద్ద వైభవంగా ఛట్ పూజలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం 5 గంటలకు రాజేంద్రనగర్‌లోని పత్తికుంట వద్ద ఛట్ పూజా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్తర భారతీయుల సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ప్రధానంగా ఉపవాస దీక్షలు చేపట్టి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించగా, పురుషులు సైతం భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పాటిస్తూ పూజల్లో పాల్గొన్నారు. ఛట్ పూజ సందర్భంగా భక్తులు అస్తమించే సూర్యభగవానుడికి అర్ఘ్యం సమర్పించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ముఖ్యంగా పిల్లల క్షేమం, కుటుంబ అభివృద్ధి కోసం ఈ పూజను అత్యంత నియమనిష్ఠలతో నిర్వహిస్తారు. ఈ పండుగలో కొందరు భక్తులు సుమారు 36 గంటల పాటు కఠిన ఉపవాస దీక్షను పాటించడం విశేషం. విష్ణు శ్యామ్ గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఛట్ పూజ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతి పట్ల మనిషికి ఉన్న కృతజ్ఞతాభావాన్ని చాటిచెప్పే గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని పేర్కొన్నారు. ఈ పండుగలో ఉదయించే సూర్యుడితో పాటు అస్తమించే సూర్యుడికి కూడా పూజలు నిర్వహించడం ప్రత్యేకత అని వివరించారు. జీవితంలోని ప్రతి దశను గౌరవించడం, ప్రకృతి ప్రసాదించిన నీరు, సూర్యకాంతి వంటి సహజ వనరుల ప్రాముఖ్యతను గుర్తించడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడమే ఛట్ పూజలోని అంతరార్థమని అన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పిల్లల క్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం భక్తులు ఎంతో నిష్ఠతో ఈ పూజలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పత్తికుంట వద్ద నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం శ్రీధర్ రెడ్డి, రాపోలు సత్తయ్య, నరసింహ, ముడుమాల శ్రీకాంత్, గోల్కొండ రాజ్ కుమార్, సిరాజ్, యేటమోని శివకుమార్, కవి రాజు, కోరని కృష్ణ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

భారీ సిమెంట్ లారీలతో గగన్‌పహాడ్ ప్రజల ప్రాణాలకు ముప్పు!

రాంగ్ రూట్‌లో దూసుకొస్తున్న భారీ వాహనాలు.. సెక్యూరిటీ గార్డుకు తీవ్ర గాయాలు

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు.. స్పందించకపోతే గ్రామస్థులతో కలిసి ధర్నా

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి







గండిపేట(క్రైమ్ మిర్రర్): అభివృద్ధి పేరుతో నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టులు స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారకూడదు. కానీ గగన్‌పహాడ్ పరిధిలోని ప్రెస్టీజ్ ప్రాజెక్ట్‌కు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్న భారీ సిమెంట్ లారీలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను పక్కనపెట్టి భారీ వాహనాలు రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతోందని ఆయన విమర్శించారు. గగన్‌పహాడ్ పరిసర ప్రాంతాల్లో ప్రెస్టీజ్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల కోసం భారీ సంఖ్యలో సిమెంట్ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తుండటంతో ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనదారులు, సైకిళ్లపై వెళ్లేవారు, పాదచారులు తీవ్ర ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఇరుకైన రహదారులపై భారీ లారీలు వేగంగా దూసుకురావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులు, రోజువారీ పనుల నిమిత్తం రాకపోకలు సాగించే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలోనే ఈఈ వెంకట నర్సయ్య సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తిరుపతిరెడ్డి గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఫిర్యాదులు అందినప్పటికీ భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణ లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనల అమలుపై పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. తాజాగా చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం స్థానికుల్లో మరింత ఆందోళన కలిగించింది. సుమారు 50 ఏళ్ల వయస్సున్న సాజన్ అనే సెక్యూరిటీ గార్డు సైకిల్‌పై వెళ్తుండగా, కల్పతరువు ప్రాజెక్టుకు సంబంధించిన భారీ సిమెంట్ లారీ రాంగ్ రూట్‌లో వచ్చి ఆయనను ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సాజన్ కాలికి తీవ్ర గాయమై ఎముక విరిగినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తదుపరి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. రోజువారీ పనుల నిమిత్తం సైకిల్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి భారీ లారీ నిర్లక్ష్యానికి గురై తీవ్రంగా గాయపడటం స్థానికులను కలచివేసింది. నేడు ఒక వ్యక్తి ప్రమాదానికి గురయ్యాడు.. రేపు మరొకరు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తే బాధ్యత ఎవరిదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న భారీ వాహనాల రాకపోకలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడం వెనుక ప్రాజెక్ట్ యాజమాన్యం, సంబంధిత అధికారుల మధ్య ఏమైనా అవగాహన ఉందా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు, ప్రాజెక్ట్ యాజమాన్యం స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని భారీ సిమెంట్ లారీల రాకపోకలపై కఠిన నియంత్రణ విధించాలని శీలం తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ పెంచాలని, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. భారీ వాహనాల రాకపోకలకు నిర్దిష్ట మార్గం, సమయాలను నిర్ణయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే గగన్‌పహాడ్ గ్రామ ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల కంటే ప్రాజెక్టుల ప్రయోజనాలు ముఖ్యం కాదు. అభివృద్ధి పనులు ప్రజల భద్రతకు భంగం కలిగించకుండా జరగాలి. మరో ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూడకుండా ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాలి అని శీలం తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.



రాష్ట్ర ఫెడరేషన్‌లో మిర్యాలగూడకు పెద్దపీట

నూతన కార్యవర్గంలో నలుగురికి కీలక పదవులు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 15: ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ 2026--27 నూతన కార్యవర్గంలో మిర్యాలగూడ, నిడమనూరు బార్ అసోసియేషన్లకు కీలక పదవులు దక్కాయి. మిర్యాలగూడ బార్ అసోసియేషన్‌కు చెందిన గౌరు వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, రాయారపు భాస్కర్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. నిడమనూరు బార్ అసోసియేషన్‌కు చెందిన ముప్ప అరుణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్‌గా, పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.రాష్ట్రస్థాయి ఫెడరేషన్‌లో రెండు బార్ అసోసియేషన్లకు ప్రాతినిధ్యం లభించడంతో స్థానిక న్యాయవాద వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయా సంఘాలకు రాష్ట్రస్థాయిలో కీలక పదవులు దక్కడం అరుదైన గౌరవమని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమానికి నూతన కార్యవర్గం విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి న్యాయవాద రంగానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

జగ్గారెడ్డి దంపతులకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

సంప్రదాయబద్ధంగా శాలువాలతో సత్కరించి, స్వీట్లు అందజేసిన వధువు కుటుంబ సభ్యులు

ఈ నెల 25న సంగారెడ్డి గంజ్ మైదాన్‌లో భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ వివాహం



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 15: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతులకు కాబోయే వియ్యంకుడు రమేష్ పటేల్ దంపతులు ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో ఉన్న జగ్గారెడ్డి స్వగృహానికి విచ్చేసిన రమేష్ పటేల్ దంపతులు సంప్రదాయబద్ధంగా జగ్గారెడ్డి దంపతులను శాలువాలతో సత్కరించి, స్వీట్లు అందజేసి వివాహ వేడుకకు ఆహ్వానించారు.జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డి, రమేష్ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ వివాహం ఈ నెల 25న సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదాన్‌లో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్‌తో పాటు జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి, ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



గాంధారి ఖిల్లాపై సాహసయాత్ర

ఆరు కిలోమీటర్ల మేర రూట్ మ్యాపింగ్ నిర్వహించిన రన్నర్స్

నాలుగు కీలక ట్రెక్కింగ్ పాయింట్ల గుర్తింపు

భారీ ట్రెక్కింగ్‌లో భాగస్వాములు కావాలని పిలుపు

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి

మంచిర్యాల నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్): మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని చారిత్రక గాంధారి ఖిల్లాపై ఆదివారం 'మందమర్రి రన్నర్స్' ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ నిర్వహించారు. మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన సుమారు 30 మంది రన్నర్స్, వాకర్స్ క్లబ్ సభ్యులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు.భవిష్యత్తులో భారీ స్థాయిలో ట్రెక్కింగ్ నిర్వహించేందుకు వీలుగా సభ్యులు ఆరు కిలోమీటర్ల మేర రూట్ మ్యాపింగ్ చేపట్టారు. ఎత్తైన గుట్టలను అధిరోహిస్తూ గాంధారి శిఖరానికి చేరుకునే మార్గాలను పరిశీలించి, నాలుగు ముఖ్యమైన ట్రెక్కింగ్ పాయింట్లను గుర్తించారు. అనంతరం ఖిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించి, ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

భాగస్వాములు కావాలని పిలుపు..

ఖిల్లా చారిత్రక విశిష్టతను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు యువతలో ఆరోగ్యంపై అవగాహన, ప్రకృతిపై ఆసక్తి పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న భారీ ట్రెక్కింగ్‌లో ఆసక్తి ఉన్నవారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

గాంధారి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని రన్నర్స్ కోరారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, చారిత్రక కట్టడాలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడికందుల రమేష్, పప్పు నారాయణ, వడ్డేపల్లి సాయికృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ, నెక్నంపూర్‌లో రాజకీయ ప్రచారాలకు స్వస్తి పలకాలి

బీఆర్ఎస్ నాయకుల పేరుతో తప్పుడు ప్రచారం చేయొద్దు..

స్థానిక బీఆర్ఎస్ నేతల హితవు

గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేక కొందరు రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎమ్మెల్యే కార్యక్రమాలకు హాజరవుతున్న నాయకులను బీఆర్ఎస్ నేతలుగా చిత్రీకరించడం, వారు బీజేపీలో చేరినట్లు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తల నిరంతర కృషి, ప్రజల సహకారంతో బీఆర్ఎస్ బలంగా ఉందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ మద్దతుతో ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజాప్రతినిధి తన రాజకీయ అవసరాల దృష్ట్యా అనుచరులతో కలిసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం అందరికీ తెలిసిన విషయమేనని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, ఆయన అనుచరులకు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించాయని, ఈ పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానని సభలో పేర్కొన్నట్లు వస్తున్న వ్యాఖ్యలపై కూడా స్థానిక బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు అధికార పార్టీలో కొనసాగుతూ మరోవైపు బీఆర్ఎస్ పేరును ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయంగా ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రచారాలు మానుకోవాలని, ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా ప్రకటించి రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు. వాస్తవాలను వక్రీకరించకుండా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ముగ్గురి అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

రూ.2,600 నగదు, మూడు ఫోన్లు స్వాధీనం



రామకృష్ణాపూర్ నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేసి అజ్మీరా బొజ్జు, సంద్ర సురేష్, సంద్ర ఎల్లయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.2,600 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు, వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మందమర్రిలో 17న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రి, నవంబర్ 15 (క్రైమ్ మిర్రర్) : పట్టణంలోని సి.ఇ.ఆర్. క్లబ్‌లో ఈ నెల 17న (మంగళవారం) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని 'మాతా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద'కు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య పరీక్షలు కొనసాగుతాయి. గతంలో చికిత్స పొందిన వారితో పాటు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 సోమవారం 16-11-2026



మందుల్లేవు.. వైద్యం కరువు!

మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీలో రోగుల ఇక్కట్లు

ఆరు నెలలుగా అందని కనీస మందులు

మూడేళ్లుగా అద్దె బకాయిలు.. మూడుసార్లు తాళాలు

సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాల నిరసన

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబరు 15: కార్మికుల ఆరోగ్యానికి భరోసా కల్పించాల్సిన ఈఎస్ఐ డిస్పెన్సరీలో కనీస మందులు కరువయ్యాయి. నిత్యం 150 నుంచి 250 మంది వరకు రోగులు వస్తున్నా.. బీపీ, షుగర్, గ్యాస్ వంటి సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులూ అందుబాటులో లేవు. ఆరు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా అధికారులు స్పందించడం లేదని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన చేపట్టారు.

కోట్లలో వసూళ్లు.. మందులేవీ?

ఈఎస్ఐ పరిధిలోని సుమారు 70 వేల మంది కార్మికుల నుంచి నెలకు సగటున రూ.240 చొప్పున రూ.1.68 కోట్ల మేర చందాలు వసూలవుతున్నాయని నాయకులు తెలిపారు. వేతనాల పెరుగుదలతో ఈ మొత్తం రూ.2 కోట్లకు చేరుతోందన్నారు. ఒక్కో కార్డుపై కుటుంబ సభ్యులు ఆరుగురి వరకు వైద్య సేవలు పొందే అవకాశం ఉండటంతో సుమారు 4.20 లక్షల మంది లబ్ధిదారులపై ఈ ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు వసూలు చేస్తున్నా రోగులకు మందులు అందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

అద్దె చెల్లించక తాళాలు : డిస్పెన్సరీ భవనానికి మూడేళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో యజమాని మూడుసార్లు తాళాలు వేసినట్లు నాయకులు వెల్లడించారు. ఈ నెల 4న కూడా తాళం వేశారని తెలిపారు. వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

డిమాండ్లు ఇవీ.. : డిస్పెన్సరీలో మందుల సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, 2023లో మంజూరైన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ కార్డుదారుల వైద్య బిల్లులు చెల్లించాలని, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల ఆరోగ్యమే తమ హక్కు అని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్వీ నాయకులు మొహమ్మద్ మీర్జా, ఐలా వెంకన్న స్పష్టం చేశారు.

రాళ్లగూడ సర్వీస్ రోడ్డుపై గుర్తుతెలియని వాహనం బీభత్సం: ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం



గండిపేట్,(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ పరిధిలోని రాళ్లగూడ సర్వీస్ రోడ్డుపై శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కాలనీలో నివసిస్తూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ సరుకు రవాణా విభాగంలో పనిచేస్తున్న జూకంటి అఖిల్ (ఇరవై ఏడు) తన ద్విచక్ర వాహనంపై ఎయిర్ పోర్ట్ కాలనీ నుండి శంషాబాద్ వైపు బయలుదేరాడు. రాత్రి ఏడు గంటల సమయంలో రాళ్లగూడ సర్వీస్ రోడ్డు వద్దకు చేరుకోగానే వెనుక నుండి వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని వాహనం అఖిల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టి ఆపకుండా పరారైంది. ఈ ప్రమాదంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన అఖిల్‌ను గమనించిన స్థానికులు అతని స్నేహితుడు నరేష్‌కు సమాచారం అందించారు. వెంటనే నరేష్ మరో స్నేహితుడు ప్రకాష్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం శ్రీనివాస ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శంషాబాద్‌లోని సన్ రైజ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో మృతి చెందినట్లు ధృవీకరించారు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం పోచమ్మవాడకు చెందిన మృతుడి తండ్రి జూకంటి బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని మరియు చోదకుడిని పట్టుకునేందుకు సమీపంలోని నిఘా కెమెరాల దృశ్యాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ దర్యాప్తు ముమ్మరం చేశారు.

లక్కారం చెరువులో నల్ల మట్టి దొంగలు

చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు


గ్రామస్తులు హెచ్చరికలు చేసినా ఆగని చెరువు మట్టి దోపిడీ

అర్ధరాత్రి వేళ మళ్లీ మట్టి తరలింపు.. గ్రామస్తుల ఆగ్రహం

మట్టి వ్యాపారుల సహకారంపై అనుమానాలు వ్యక్తం

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు మండల పరిధిలోని లక్కారం గ్రామ పెద్ద చెరువులో నల్ల మట్టి దొంగలు పడ్డారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై గ్రామస్తులు గతంలో హెచ్చరికలు చేసినప్పటికీ మళ్లీ మట్టి తరలింపునకు పాల్పడటం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం కొందరు వ్యక్తులు అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా గ్రామ పెద్ద చెరువులో నుంచి మట్టిని తరలించారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై గ్రామ రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి అక్రమ మట్టి రవాణాకు పాల్పడే వారిని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశంలో ఓ గ్రామ పెద్ద అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదని,



మరోసారి ఇలాంటి ఘటనలకు పాల్పడితే జరిమానాతో పాటు చెప్పుదెబ్బలు తప్పవని తీవ్రంగా హెచ్చరించినట్లు గ్రామస్తులు గుర్తుచేశారు. అయినప్పటికీ ఆ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ తాజాగా మళ్లీ శనివారం రాత్రి గ్రామ పెద్ద చెరువులో మట్టి తరలింపునకు పాల్పడినట్లు వారు ఆరోపించారు. డబ్బు కోసం గ్రామ సంపదను సైతం వదలకుండా కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ మట్టి తరలించే వారికి స్థానికంగా మట్టి వ్యాపారం చేసే కొందరు సహకరిస్తున్నారా? అనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా విచారణ జరిపి నిజానిజాలను బయటపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ చెరువులు రైతులకు, గ్రామ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని, వాటిని అక్రమ మట్టి తవ్వకాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని



గ్రామస్తులు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలించే వారిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో గ్రామ పెద్దల సమక్షంలో హెచ్చరించినా మళ్లీ మట్టి తరలింపు జరగడం బాధాకరమని, ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడే వారు తమ ప్రయత్నాలను విరమించుకోవాలని గ్రామస్తులు హెచ్చరించారు. లేనిపక్షంలో అక్రమ మట్టి రవాణాను అడ్డుకుని తగిన బుద్ధి చెబుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

పేదల ఆశలే దళారుల పెట్టుబడా..?

ప్రభుత్వ భూమిలో అక్రమ దందా.. సొంతింటి కలను సొమ్ము చేసుకుంటున్న భూబకాసురులు..!

ఆప్కో కాలనీలో ప్రభుత్వ స్థలాల పేరుతో లక్షల రూపాయల వసూళ్లు..?

పట్టాలు లేకుండానే విక్రయాలంటూ ప్రచారం.. అధికారుల పేర్లు చెప్పి పేదలకు భరోసా..!

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..? అమాయకుల సొమ్ముకు భద్రత ఏది..?

గండిపేట్,క్రైమ్ మిర్రర్: ఒక నిరుపేద కుటుంబానికి సొంతిల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు.. జీవితకాలపు కల! రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి,పిల్లల భవిష్యత్తు కోసం ఒక చిన్న గూడు నిర్మించుకోవాలనే ఆశ. అలాంటి ఆశలనే కొందరు అక్రమార్కులు తమ వ్యాపార పెట్టుబడిగా మార్చుకుంటే.. అంతకంటే దారుణం మరొకటి ఉంటుందా? ప్రభుత్వ భూమిని తమ సొంత ఆస్తిలా చూపిస్తూ,అమాయకుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని ఆప్కో కాలనీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. సర్వే నంబర్ 156/1/4లోని ప్రభుత్వ భూమి చుట్టూ సాగుతున్నట్లు చెబుతున్న ఈ వ్యవహారం పేదల ఆశలు,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ,అధికార యంత్రాంగం బాధ్యతలపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

సొంతింటి కలను సొమ్ము చేసుకుంటున్నారా..?

ప్రభుత్వ భూమిలో స్థలాలు ఇప్పిస్తామంటూ ఒక్కో నిరుపేద కుటుంబం నుంచి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు ఆ భూమిపై విక్రయించే హక్కు ఎవరికుంది? ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఎలా అమ్మగలరు? కొనుగోలు చేస్తున్న పేదలకు చట్టబద్ధమైన హక్కులు వస్తాయా? భవిష్యత్తులో ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బాధితుల పరిస్థితి ఏమిటి? ఇలాంటి కనీస ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోకుండానే సామాన్యులు తమ జీవితకాలపు సంపాదనను పెట్టుబడిగా పెడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక్కడ అసలు నష్టం కేవలం డబ్బుకే పరిమితం కాదు.. ఒక కుటుంబం ఎన్నో ఏళ్లుగా పెంచుకున్న సొంతింటి కల కూడా బలైపోయే ప్రమాదం ఉంది.

అధికారుల పేరుతో అభయహస్తం.. నిజమెంత?

ఈ వ్యవహారంలో మరింత ఆందోళన కలిగిస్తున్న అంశం అధికారుల పేర్లను ప్రస్తావిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారనే ఆరోపణలు. రెవెన్యూ,పురపాలక అధికారులు వచ్చినా తాము చూసుకుంటామని,ఎలాంటి ఇబ్బందులు ఉండవని కొందరు దళారులు నమ్మబలుకుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. నిజంగా అలాంటి భరోసా ఇచ్చే అధికారం వారికి ఎవరిచ్చారు? అధికారుల పేర్లను అడ్డుపెట్టుకుని ప్రజలను మభ్యపెడుతున్నారా? లేక ఈ వ్యవహారానికి తెరవెనుక ఎవరైనా అండగా ఉన్నారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. ఆరోపణలు నిజమైతే ఇది సాధారణ భూవివాదం కాదు.. పేదల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న తీవ్రమైన మోసంగా పరిగణించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ భూమికి యజమాని ఎవరు..?



ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉంది. సర్వే నంబర్ 156/1/4లోని భూమి వాస్తవ హోదా ఏమిటి? రెవెన్యూ రికార్డుల్లో అది ప్రభుత్వ భూమిగా నమోదైందా? ఎవరికైనా పట్టాలు లేదా ఇతర చట్టబద్ధమైన హక్కులు కల్పించారా? భూమి సరిహద్దులను అధికారులు గుర్తించారా? అక్కడ జరుగుతున్న నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఎవరికీ పట్టాలు జారీ చేయలేదని స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకులు పేర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత రికార్డులను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

కబ్జాలు కనిపిస్తున్నా చర్యలు ఎక్కడ..?

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు అక్రమ నిర్మాణాలు,అనధికార విక్రయాల ఆరోపణలపై మౌనంగా ఉంటే ప్రజల్లో అనుమానాలు పెరగడం సహజం. ఇప్పటికే నిర్మాణాలు జరుగుతున్నాయా? వాటికి ఎవరు అనుమతులు ఇచ్చారు? నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం లేదా? అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలి. తహసీల్దార్ రాములు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని,భూమి హద్దులను నిర్ధారించి అక్రమ ఆక్రమణలు ఉన్నట్లయితే చట్టప్రకారం తొలగించాలని బీఆర్ఎస్ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

దళారులే కాదు.. తెరవెనుక ఉన్నవారెవరు..?

ప్రభుత్వ భూమిలో అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వచ్చినప్పుడు కేవలం స్థలాలు చూపిస్తున్న వ్యక్తుల వివరాలు సేకరిస్తే సరిపోదు. ఈ వ్యవహారంలో డబ్బులు ఎవరు వసూలు చేస్తున్నారు? ఎవరికి చేరుతున్నాయి? కొనుగోలుదారులకు ఎలాంటి పత్రాలు ఇస్తున్నారు? ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపిస్తున్నారా? అధికారుల పేర్లను ఎవరు ఉపయోగిస్తున్నారు? ఈ దందాకు తెరవెనుక ఎవరైనా సహకరిస్తున్నారా? అనే కోణాల్లో సమగ్ర విచారణ జరగాలి. ఆరోపణల్లో వాస్తవాలు తేలితే సంబంధిత వ్యక్తులందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరుతున్నాయి.

పేదలు జాగ్రత్త పడాలి..

సొంతింటి కోసం స్థలం కొనుగోలు చేయాలనుకునే పేదలు ఎవరి మాటలకూ తొందరపడి డబ్బులు చెల్లించవద్దు. భూమి యాజమాన్య హక్కులు,పట్టాలు, ప్రభుత్వ రికార్డులు,రిజిస్ట్రేషన్ అర్హత,అనుమతుల వివరాలను సంబంధిత శాఖల వద్ద స్వయంగా నిర్ధారించుకోవాలి. కేవలం నోటిమాటలు,రశీదులు, హామీలతో ప్రభుత్వ భూమిపై హక్కులు ఏర్పడవు. ఒకవేళ ఇప్పటికే డబ్బులు చెల్లించి మోసపోయిన వారు ఉంటే తమ వద్దనున్న ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.

అధికార యంత్రాంగం స్పందించాలి..!

ఆప్కో కాలనీలోని సర్వే నంబర్ 156/1/4 భూమిపై ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు అందాయి? అక్కడ ప్రభుత్వ భూమి ఎంత విస్తీర్ణంలో ఉంది? అక్రమ ఆక్రమణలు ఉన్నాయా? ఉంటే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? పేదల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టారా? ప్రభుత్వ భూమి పేరుతో మోసపోయిన బాధితులు ఉంటే వారి డబ్బులు తిరిగి పొందేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఈ ప్రశ్నలకు రెవెన్యూ,పురపాలక శాఖ అధికారులు బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.